నిధుల మంజూరుకు పల్లా హామీ

ఎమ్మెల్యేతో ధూళిమిట్ట ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 26 : ధూళిమిట్టలో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, తన సీడీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేస్తానని హామీ నిచ్చారు. నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెల్పుతున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపి కావేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కొలిపాక కనకస్వామి, గడిపె వెంకటయ్య, మంద రాజు, ఎర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆకునూరులో పర్యటించిన డీఎల్‌పీవో

వివరాలు సేకరిస్తున్న డీఎల్‌పీవో

చేర్యాల, సెప్టెంబర్ 26: మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరులో గురువారం డివిజినల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలో అనుమతి లేకుండా భవన నిర్మాణం చేపట్టడడంతో తమ ఇంటికి నష్టం కలిగిందని న్యాయం చేయాలని కోరుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎల్‌పీవో పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుదారుడితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని విచారించి వివరాలు సేకరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయాలపై కలెక్టర్, డీపీవోకు నివేదిక అందజేస్తానని తెలిపారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులు తదితర విషయాల పై ఆరా తీశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ, గ్రామ కార్యదర్శి పులి బాలయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న విలేకరులు

చేర్యాల, సెప్టెంబర్ 26 : కాంగ్రెస్ సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు కోరారు. పట్టణంలోని కల్యాణి గార్డెన్స్‌లో గురువారం నాలుగు మండలాల జర్నలిస్టు ప్రతినిధుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విలేకరులు మాట్లాడుతూ అర్హులైన విలేకరులకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని, తల్లి దండ్రులతో పాటు కుటుంబ సభ్యులందరికి కార్పొరేట్ దవాఖానల్లో వర్తించేలా హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. సమావేశంలో నాలుగు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి

చేర్యాలలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

చేర్యాల/సిద్దిపేట, సెప్టెంబర్ 26: పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల, సిద్దిపేటలో పట్టణంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి భిక్షాటన చేశారు. చేర్యాల కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్, నాయకులు పుర్ల రాకేశ్‌రెడ్డి, కిరణ్, మధు, విక్రమ్, సంపజు, అఖిల్, నరేశ్, రమ్య, సాహితి, సిద్దిపేటలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట డివిజన్ అధ్యక్షుడు చెప్యాల సంతోష్, పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్‌భాను, నాయకులు షారుక్, సంతోష్, అజయ్, వరుణ్, నవదీప్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడికి అండగా ఉంటాం

సరుకులు అందజేసిన ఎంపీవో సిబ్బంది

జగదేవపూర్, సెప్టెంబర్ 26: మండలంలోని వట్టిపల్లికి చెందిన మాచర్ల మల్లేశం ఇటీవలే అనారోగ్యంతో మృతా చెందాడు. గురువారం ఎంపీవో ఖాజామోహినొద్దీన్, కార్యదర్శి భాను పంచాయతీ సిబ్బందితో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామన్నారు. నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ

విద్యార్థి లీలానంద్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 26: తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీలో సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి లీలానంద్ డెకథ్లాన్‌లో 2517 పాయింట్లు సాధించి ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని గురువారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయోధ్య రెడ్డి, అధ్యాపకులు సులేమాన్, విశ్వనాథం, శ్రద్ధానందం సత్కరించారు.

చేర్యాల ఎంఈవోగా కిష్టయ్య



ఎంఈవోను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు, హెచ్ఎంలు

చేర్యాల, సెప్టెంబర్ 26 : మండలంలోని పోతిరెడ్డిపల్లి-పెద్దరాజుపేట ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేస్తున్న రచ్చ కిష్టయ్య ఎంఈవోగా నియమితులయ్యారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సీలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన ఎంఈవో ఇతర ప్రాంతానికి వెళ్లగా ఆయన స్థానంలో కిష్టయ్యకు బాధ్యతలు సంబంధిత శాఖ అధికారులు అప్పగించారు. అనంతరం పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈవోను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కెపీఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ధర్మారెడ్డి, హెచ్ఎంలు మురళీకృష్ణ, ఎల్లమ్మ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో బాలికల జూనియర్ కళాశాల

బాలికల జూనియర్ కళాశాల నూతన కమిటీతో బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 26: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషితో సిద్దిపేట పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలను కార్పొరేట్ స్థాయిలో అన్ని విద్యా ప్రమాణాలతో ఏర్పాటు చేసి, క్రీడా ప్రాంగణాన్ని సైతం నిర్మించుకున్నామని బీఆర్ఎస్వీ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 35 మంది బీఆర్ఎస్వీ నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షురాలిగా ప్రణవి, ఉపాధ్యక్షురాలిగా రక్ష, ప్రధాన కార్యదర్శిగా దీపికను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు శ్రీకాంత్, రాజు, రాకేశ్, భానుచందర్, రాజశేఖర్, చందు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

గజ్వేల్, సెప్టెంబర్ 26: గజ్వేల్ నుంచి ప్రజ్ఞాపూర్ వైపు వెళ్తున్న జీపీపీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో అయ్యప్పగుడి సమీపంలో ఒక్కసారిగా బస్సు రోడ్డు పక్కన నిలిపిన స్కూటీ, కారు, గప్‌చుప్‌ల బండిపైకి దూసికెళ్లింది. దీంతో వాహనాలు, గప్‌చుప్‌ల బండి పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్డు పక్కన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గమనించిన స్థానికులు డ్రైవర్‌ను వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కారు, స్కూటీ, గప్‌చుప్ బండి దెబ్బతినడంతో బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బెజ్జంకి :దాచారంలో శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు

స్వచ్ఛతా హీ సేవలో భాగంగా జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు. పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 26

అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలి

అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న ఏసీడీపీవో ఛాయాదేవి

సిద్దిపేట కమాన్, సెప్టెంబర్ 26 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఏసీడీపీవో ఛాయాదేవి సూచించారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ ఐసీడీఎస్ సెక్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆలకుంట కవిత, సూపర్‌వైజర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కరు పాల్గొన్నారు.

గజ్వేల్: ప్రజ్ఞాపూర్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

సిద్దిపేట : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులరాజనర్సు

అక్కన్నపేట: ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న రజక సంఘం రాష్ట్ర నాయకుడు జంగపల్లి అయిలయ్య

ఐలమ్మ ధీశాలి

- ఘనంగా జయంతి వేడుకలు
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు
- పాల్గొన్న బీఆర్ఎస్, రజక సంఘం నాయకులు

ఐలమ్మ ధీశాలి అని, ఆమె పోరాట స్ఫూర్తి ఎంతో గొప్పదని, ఆనాడు ఆమె చేసిన పోరాటం మహిళాలోకానికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ నాయకులు, రజక సంఘం నాయకులు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులతో పాటు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 26

చేర్యాల : చాకలి ఐలమ్మ జయంతి నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరు: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

తొగుట : వెంకట్రావుపేటలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు

హామీలను విస్మరించిన కాంగ్రెస్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, సెప్టెంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. గురువారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ సొంత పార్టీ సమావేశంగా నిర్వహించడం సిగ్గు చేటన్నారు. బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అంతకు ముందు ఆయన పట్టణంలోని పెద్ద చెరువు, బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి, కమిషనర్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్‌లు బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అక్రమాలు జరిగితే సహించం

సమీక్ష నిర్వహిస్తున్న ఏపీడీ బాలకృష్ణ

రాయపోల్, సెప్టెంబర్ 26 : జాతీయ ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనుల్లో ఎలాంటి అక్రమాలు జరిగినా సహించేది లేదని డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ బాలకృష్ణ హెచ్చరించారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 14వ విడుత ఉపాధిహామీ సోషల్ అడిట్‌ను వారం రోజులుగా గ్రామ సభలు నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామాల వారీగా ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో మొత్తం 620 పనులకు రూ.3 కోట్ల 20లక్షల పనులు జరిగియాని గర్తు చేశారు. కార్యక్రమంలో దుబ్బాక క్లస్టర్ ఏపీడీ శివాజీ, క్వాలిటీ కంట్రోలర్ అధికారి, సంతోశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో గపూర్ ఖాద్రి, సూపరింటెండెంట్ జైపాల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో రాజు వివిధ శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో పోలీస్ డ్యూటీ మీట్

మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబరు 26: తెలంగాణలో మొదటి సారి పోలీస్ డ్యూటీ మీటింగ్ నిర్వహిస్తామని అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి అన్నారు. డీజీపీ ఆదేశాల మేరకు గురువారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ డ్యూటీ మీట్ అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు అంశాలపై పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతిభావంతులకు అక్టోబర్ 4న రాజన్న జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, కంట్రోల్ ఇన్స్పెక్టర్ మల్లేశం పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొమురవెల్లి, సెప్టెంబర్ 26 : కొమురవెల్లిలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కొమురవెల్లి, ఐనాపూర్, గౌరాయపల్లి, కిష్టంపేట, రాంగసాగర్ గ్రామాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలకు వరకు త్రీఫేజ్ కరెంట్‌ను నిలిపి వేస్తున్నట్లు ఏఈ మధు ఒక ప్రకటనలో తెలిపారు. గృహ వినియోగదారులకు మాత్రం సింగిల్ పేజ్ సరఫరా ఉంటుందని, రైతులు సహకరించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కోహెడ, సెప్టెంబర్ 26: మండల కేంద్రానికి చెందిన పేర్యాల కిరణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పేర్యాల సుధాకర్‌రావు, రవీందర్‌రావు, రాజేశ్వర్‌రావు, జాలిగాం శంకర్, గొరిట్యాల వేణు తదితరులు ఉన్నారు.

నిజాయితీ చాటుకున్న యువకుడు

పోలీసులకు డబ్బును అప్పజెబుతున్న కనకయ్యగౌడ్

కొమురవెల్లి, సెప్టెంబర్ 26: మండలంలోని ఐనాపూర్‌కు చెందిన తాళ్లపల్లి కనకయ్యగౌడ్ ఖాతాలోకి గురువారం అదే పేరు ఉన్న జనగామకు చెందిన కనకయ్యగౌడ్ పొరపాటున పోస్ట్ ఆఫీస్ ఖాతాలో 6500 రూపాయలు జమ చేశారు. ఐనాపూర్ కనకయ్యగౌడ్ పోలీసులను ఆశ్రయించి జరిగిన పొరపాటును వివరించారు. తన ఖాతాలో జమ చేసిన డబ్బులను సదరు వ్యక్తికి అందజేయమని పోలీసులకు అప్పజెప్పారు.కనకయ్యగౌడ్‌ను పోలీసులతో పాటు పలువురు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొమురవెల్లి, సెప్టెంబర్ 26 : కొమురవెల్లిలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కొమురవెల్లి, ఐనాపూర్, గౌరాయపల్లి, కిష్టంపేట, రాంగసాగర్ గ్రామాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలకు వరకు త్రీఫేజ్ కరెంట్‌ను నిలిపి వేస్తున్నట్లు ఏఈ మధు ఒక ప్రకటనలో తెలిపారు. గృహ వినియోగదారులకు మాత్రం సింగిల్ పేజ్ సరఫరా ఉంటుందని, రైతులు సహకరించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కోహెడ, సెప్టెంబర్ 26: మండల కేంద్రానికి చెందిన పేర్యాల కిరణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పేర్యాల సుధాకర్‌రావు, రవీందర్‌రావు, రాజేశ్వర్‌రావు, జాలిగాం శంకర్, గొరిట్యాల వేణు తదితరులు ఉన్నారు.

నర్సింగ్ కళాశాల పనులు పూర్తి చేయాలి

ఆయుష్ దవాఖానను పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, సెప్టెంబర్ 26: ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రూ.40కోట్లతో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులతో పాటు ఆయుష్ దవాఖానను పరిశీలించారు. దవాఖానకు వచ్చే మార్గంలో కొన్ని భూసేకరణ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం కేంద్రియ ఔషధగిడ్డంగిని పరిశీలించారు. ఆయన వెంట టీజీఎం ఎస్‌డీసీ ఈఈ శ్రీనివాస్, డీఈ విశ్వప్రసాద్, ఆర్బన్ తహసీల్దార్ సలీం తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను పట్టించుకోని ప్రభుత్వం

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్వీ నాయకులు అన్నారు. గురువారం సిదిపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి.. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, సిద్దిపేట రూరల్ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు శ్రీకాంత్, చిన్నకోడూర్ మండల అధ్యక్షుడు గుజ్జరాజు, నాయకులు రాకేష్, రాజశేఖర్, భానుచందర్, చందు పాల్గొన్నారు.

నల్లా బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

జగదేవపూర్ : నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపీడీవో, ఎంపీవో, కార్యదర్శులు

బెజ్జంకి/జగదేవపూర్, సెప్టెంబర్ 26: నల్లగొండ జిల్లాలో ఎంపీడీవో, కార్యదర్శుల సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ మండల పరిషత్ కార్యాలయాల ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంపీడీవో, కార్యదర్శులు, ఉద్యోగులు నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అకారణంగా ఉద్యోగులను సస్పెన్షన్ చేయడం సరికాదని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. బెజ్జంకి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, సూపరింటెండెంట్ అంజయ్య, ఏపీవో రాజబాబు, జగదేవపూర్‌లో ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో ఖాజామోహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంక్షేమాన్ని విస్మరిస్తున్న సర్కార్

మాట్లాడుతున్న కొట్టాల యాదగిరి

గజ్వేల్, సెప్టెంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 26,357 చిన్ననీటి వనరులుండగా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వంద కోట్లు కేటాయించి సకాలంలో నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ల పేరిట నిర్లక్షం చేయడంతో నేటి వరకు చేప పిల్లల పంపిణీ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు నర్సింహులు, భాస్కర్, మనోహర్, రమేశ్, చంద్రం, సత్యనారాయణ, వెంకటేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

జేసీబీ సాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

సిద్దిపేట, సెప్టెంబర్ 26: నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలో 5వ వార్డులో తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతులు పొంది నూతన గృహ నిర్మాణం చేపడుతున్నారని కమిషనర్‌కు ఫిర్యాదు అందింది. ఆయన ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లి తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతలు పొందినట్లు గుర్తించి పోలీసుల సమక్షంలో ఇంటిని, ప్రహరీని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి దేవరాజ్ సిబ్బందితో కలిసి కూల్చివేయించారు. కార్యక్రమంలో టీపీవో నస్రీన్‌భాను, టీపీఎస్ ప్రవంతి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ కంగనా రనౌత్‌ను పదవి నుంచి తొలిగించాలి

మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

హుస్నాబాద్, సెప్టెంబర్ 26: దేశంలోని రైతులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టాలను తిరిగి అమలు చేయాలని రైతుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యానించిన ఎంపీ కంగనా రనౌత్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ రైతు ఐక్యత సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు కాశవేని మల్లేశం, చెన్నవేని సమ్మయ్య, మనోహర్‌రెడ్డి, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవో 25ను ఉపసంహరించుకోవాలి

కలెక్టరేట్ ఏశక్షకు వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 26: ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జీవో 25ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో, డీఈవో శ్రీనివాస్‌రెడ్డికి టీపీటీఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జానకి రాములు, నర్సింహారెడ్డి, నరేందర్, శివాజీ, సత్యకృష్ణ, మల్లేశం, రాంచంద్రం పాల్గొన్నారు.

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

నంగునూరు, సెప్టెంబర్ 26: నంగునూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సతీశ్ ప్రారంభించనున్నట్లు పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మండల కన్వీనర్ సంగు పురేందర్, నంగునూరు గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ సిద్దు తెలిపారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

మాజీ ఎంపీపీ లచ్చవ్వ మృతి

నంగునూరు, సెప్టెంబర్ 26: నంగునూరు మాజీ ఎంపీపీ లింగంపల్లి లచ్చవ్వ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. లచ్చవ్వ మృతికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతి బాధాకరరమని, వారి కుటుంబ